# మేమెట్ల బతికేది..

- మమ్మల్ని ఆదుకోండి
- చందుర్తిలో ఆటో యూనియన్ సభ్యుల నిరసన



చందుర్తి మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న మండల ఆటో యూనియన్ సభ్యులు

చందుర్తి, డిసెంబర్15: మేమెట్ల బతికేది.. మా కుటుంబాలను ఎట్లా పోషించుకునేది.. అంటూ శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్‌చౌక్ వద్ద ఆటో యూనియన్ సభ్యులు నిరసన తెలిపారు. మహాలక్ష్మి పథకం తమ కుటుంబాల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. దశాబ్దాలుగా ఆటోనే నమ్ముకుని బతుకుతున్న తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రోజూ ఆటో నడిపితేనే కుటుంబం గడిచే పరిస్థితి ఉందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని వాపోయారు. పిల్లల చదువులు, ఈఎంఐలు, కుటుంబ పోషణ తలుచుకుంటేనే భయమేస్తోందన్నారు. ఆటో కార్మికులకు ప్రతినెల ₹15వేల జీవనభృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు బత్తుల కమలాకర్, ఉపాధ్యక్షు డు తిప్పని ప్రభాకర్, సభ్యులు ఎండీ రఫీ, మైలా రం రమేశ్, పిట్టల దేవరాజు, మైలారం సంపత్, ఎండీ నయీం, తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్

- ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్
- మండల పరిషత్‌లో ఈజీఎస్ సామాజిక తనిఖీ

బోయినపల్లి, డిసెంబర్ 15: ఉపాధిహామీ పథకంలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 1 డిసెంబర్ 2021 నుంచి 31 మార్చి 2023 వరకు ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చేసిన పనులపై సామాజిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ 18 నెలల కాలంలో ₹4.8కోట్ల విలువైన పనులు చేసినట్లు తెలిపారు. ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, క్షేత్ర సహాయకులు గ్రామాల్లో ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే పనులు చేయించాలని, అందుకు సంబంధించిన ప్రగతి నివేదికలు తయారు చేయాలన్నారు. అధికారులు సైతం అలాంటి పనులు గుర్తించి, నిధులు మంజూరు చేయాలన్నారు. క్షేత్ర సహాయకులు కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు రాజీపడకుండా నాణ్యతతో పనులు చేయించాలన్నారు. ఇక్కడ ఏడీఆర్‌డీవో మదన్‌మోహన్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ రామారావు, అంబుడ్స్‌మెన్ రాకేశ్, స్టేట్ రిసోర్స్‌పర్సన్ మహేశ్వర్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఏపీవో సబిత ఉన్నారు.

## భర్త, మామకు పదేండ్ల జైలు

గాంధీచౌక్, డిసెంబర్ 15: మహిళ మృతికి కారణమైన భర్త, మామకు పదేండ్ల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన నగునూరి మౌనికకు తంగళ్లపల్లి మండలం చీర్లవంచకు చెందిన నిమ్మ రాజేందర్‌తో 2015లో వివాహమైంది. కొన్నేండ్ల తర్వాత రాజేందర్ భార్యపై అనుమానం పెంచుకొని వేధించాడు. భార్యను ఎలాగైనా చంపాలకున్నాడు. ఈ క్రమంలో రాజేందర్ తన తండ్రి భూమయ్యతో కలిసి మౌనికను గదిలో నిర్బంధించి ఆకలిచావుకు కారణమయ్యారు. మౌనిక తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. సీఐ అనిల్‌కుమార్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సీఎంవో సిబ్బందితోపాటు కోర్టు కానిస్టేబుళ్లు, నరేందర్, నవీన్ కోర్టులో 17మంది సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు కేసు వాదించారు. న్యాయమూర్తి కేసు పూర్వపరాలు పరిశీలించారు. రాజేందర్, భూమయ్యకు పదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మనోహర్‌రెడ్డి

## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

వేములవాడ, డిసెంబర్ 15: వేములవాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాసాల శ్రీనివాస్–రేఖ దం పతుల కూతురు వేదశ్రీ వివాహం శ్రీకర్‌తో శుక్రవారం పట్టణంలోని మహారాజా ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నేత మనోహర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామ్‌చందర్, గోలి మహేశ్, బింగి మహేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోస్కుల రవి, జడ్పీ మాజీ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, నాయకులు రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, నీలం శేఖర్, ముద్రకోల వెంకటేశం, కమలాకర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, మైలారం రాము, తదితరులు ఉన్నారు.

## 19న మండల సర్వసభ్య సమావేశం

కోనరావుపేట, డిసెంబర్ 15: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అధ్యక్షతన ఈ నెల 19న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను మండల పరిషత్‌లో అందించాలని సూచించారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు

## అన్ని వసతులు కల్పించాలి

- రుద్రంగి తహసీల్దార్ శ్రీలత
- కస్తూర్బాగాంధీ విద్యాలయం తనిఖీ



రుద్రంగిలోని కేజీబీవీలో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీలత

రుద్రంగి, డిసెంబర్ 15: విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించాలని స్థానిక తహసీల్దార్ శ్రీలత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న బోధన, మెనూ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోకి మగవారిని అనుమతించవద్దని, పాఠశాల ఆవరణలో ఎవరైనా అపరిచితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్, ప్రత్యేక అధికారి మంకు వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 15: ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గమని రిటైర్డ్ ప్రొఫెసర్ మధుసూదనాచారి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. పరీక్షలకు సిద్ధం కావాల్సిన విధానంపై వివరించారు. ఇక్కడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం, సభ్యులు నంది కిషన్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## యూజీసీ నెట్ ఫలితాల్లో లెక్చరర్ ప్రతిభ

సిరిసిల్ల రూరల్, డిసెంబర్15: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్–2023 జాతీయ అర్హత పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండలం సారంపల్లికి చెందిన గణిత లెక్చరర్ గుగ్గిళ్ల రాముగౌడ్ ప్రతిభ చూపాడు. జ్యోతి బీఈడీ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్న రాము ఉత్తమ ప్రతిభ చూపి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ షంశీర్, అధ్యాపకులు శ్రీకాంత్, పద్మ, అశోక్, షామిలీ, నరేందర్, వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న క్రీడా పోటీలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 15: దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్, గేమ్స్ స్టేట్ మీట్‌లో భాగంగా క్రీడలు కొనసాగుతున్నాయి. మూడు రోజుల పాటు వాలీబాల్, హ్యాండ్‌బాల్, హాకీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, లాంగ్‌జంప్, రెజ్లింగ్ పోటీలు జరుగనున్నాయి.



దుమాల గ్రామంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

**ది సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ లి.**
బ్రాంచ్: సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

**స్వాధీనత ప్రకటన**
రూల్ 8 (1) (స్థిరాస్తి కొరకు)

ది సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు లి. సిరిసిల్ల శాఖ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్ స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్ అండ్ ఎన్ ఫోర్సెమేంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్సెమేంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 తో చదువుకోవల్సిన సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసులో తెలిపిన మొత్తాన్ని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరుతూ ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు/గ్యారంటరుకు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవాల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువసంతకందారు దిగువ వివరించబడిన ఆస్తులను 11.12.2023 న స్వాధీన పరచుకున్నారు.

ముఖ్యంగా రుణగ్రహీతలు/గ్యారంటరును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులతో జరిపే ఎట్టి లావాదేవీలైనా దిగువతెలిపిన మొత్తాలకు మరియు వాటిమీద వడ్డీ మరియు ఖర్చులకు ది సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు లి. సిరిసిల్ల శాఖ యొక్క చార్జీలకు లోబడి ఉంటాయి.

1) **రుణగ్రహీతల పేరు:** బండారి దేవయ్య s/o నర్సయ్య, ఇం.నెం.6-8-57, సుబాష్ నగర్, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఖాతా నెం.20022001000033. డిమాండ్ నోటీసు తేదీ : 10-08-2023. బకాయి మొత్తము : 31-08-2023 నాటికి రూ.25,93,757/- మరియు 31-08-2023 నుండి దానిమీద కాంట్రాక్టు పరమైన రేటు వంతున వడ్డీ మరియు ఖర్చులు. ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిరిసిల్ల, డిస్ట్రిక్ట్ రాజన్న సిరిసిల్ల, రెవెన్యూ పట్టణం సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, గణేష్ నగర్, సిరిసిల్ల వద్ద ఇం.నెం.9-7-10/1, ని కలిగిన ఇల్లు దీని సరిహద్దులు: ఉత్తరం: 33'-0" రోడ్, దక్షిణం: ఇం.నెం.9-7-11, మండల లచ్చవ్వ మరియు ఇతరుల ఖాళీ ప్లాట్, తూర్పు: ఖాళీ ప్లాట్ నెం.67 అఫ్ చౌటపెల్లి రాజయ్య, పడమర: ప్లాట్ నెం.70 అఫ్ కస్తు నారాయణ.

2) **రుణగ్రహీతల పేరు:** కల్లపెల్లీ స్వాతి w/o శ్రీనివాస్, ఇం.నెం.12-9-77, సర్దార్ నగర్, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఖాతా నెం.20023002100133. డిమాండ్ నోటీసు తేదీ : 10-08-2023. బకాయి మొత్తము : 31-08-2023 నాటికి రూ.49,55,521/- మరియు 31-08-2023 నుండి దానిమీద కాంట్రాక్టు పరమైన రేటు వంతున వడ్డీ మరియు ఖర్చులు. ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిరిసిల్ల, డిస్ట్రిక్ట్ రాజన్న సిరిసిల్ల, రెవెన్యూ పట్టణం సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, సర్దార్ నగర్, సిరిసిల్ల వద్ద ఇం.నెం.12-9-90, ని కలిగిన ఇల్లు దీని సరిహద్దులు: ఉత్తరం: ఏనుగుల ప్రభాకర్ ఇల్లు, దక్షిణం: తిప్పర్తి బ్రమ్హయ్య ఇల్లు, తూర్పు: 20'-0" రోడ్, పడమర: 20'-0" రోడ్

3) **రుణగ్రహీతల పేరు:** రుద్రోజు సరిత మరియు కుమారస్వామి, ఇం.నెం.3-5-26, శాంతినగర్, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఖాతా నెం.200230031001775. డిమాండ్ నోటీసు తేదీ : 10-08-2023. బకాయి మొత్తము : 31-08-2023 నాటికి రూ.29,86,450/- మరియు 31-08-2023 నుండి దానిమీద కాంట్రాక్టు పరమైన రేటు వంతున వడ్డీ మరియు ఖర్చులు. ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిరిసిల్ల, డిస్ట్రిక్ట్ రాజన్న సిరిసిల్ల, రెవెన్యూ పట్టణం సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, శాంతినగర్, సిరిసిల్ల వద్ద ఇం.నెం.3-5-27, ని కలిగిన ఇల్లు దీని సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం.3-5-28 అఫ్ నక్క శంకరయ్య, దక్షిణం: 25'-0" రోడ్, తూర్పు: 28'-0" రోడ్, పడమర: ఇ.నెం.3-5-26 అఫ్ రుద్రోజు కుమారస్వామి. మరియు ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిరిసిల్ల, డిస్ట్రిక్ట్ రాజన్న సిరిసిల్ల, రెవెన్యూ పట్టణం సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, శాంతినగర్, సిరిసిల్ల వద్ద ఇం.నెం.3-5-26, ని కలిగిన ఇల్లు దీని సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం.3-5-28 అఫ్ నక్క శంకరయ్య, దక్షిణం: 25'-0" రోడ్, తూర్పు: ఇ.నెం.3-5-28 అఫ్ రుద్రోజు సరిత, పడమర: ఇ.నెం.3-5-25/4 అఫ్ నల్లగోప్పుల రమేష్.

4) **రుణగ్రహీతల పేరు:** దామెర రాములు s/o వెంకటయ్య, ఇం.నెం.6-4-77, విద్యానగర్, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఖాతా నెం.20023003100244. డిమాండ్ నోటీసు తేదీ : 23-05-2023. బకాయి మొత్తము : 31-05-2023 నాటికి రూ.3,09,235/- మరియు 31-05-2023 నుండి దానిమీద కాంట్రాక్టు పరమైన రేటు వంతున వడ్డీ మరియు ఖర్చులు. ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిరిసిల్ల, డిస్ట్రిక్ట్ రాజన్న సిరిసిల్ల, రెవెన్యూ పట్టణం సిరిసిల్ల పరిధి క్రింద, రాజన్న సిరిసిల్ల జిల్లా, విద్యానగర్, సిరిసిల్ల వద్ద ఇం.నెం. 6-4-77, ని కలిగిన ఇల్లు దీని సరిహద్దులు: ఉత్తరం: మునిగంటి లావణ్య ఇల్లు, దక్షిణం: మదుపు మధురమ్మ ఖాళీ స్థలం, తూర్పు: 33'-0" రోడ్, పడమర: పూవా మైసయ్య.

తేది: 15-12-2023
ప్రదేశం: సిరిసిల్ల

సం/- **అధికృత అధికారి,**
ది సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు లి.